704

Reg. No. 757

2-NOV 1926

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జనపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

జనపాడు.

సంపుటము 18 { 1926 సం॥ అక్టోబరు నెల. } సంచిక 7

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25	0	0	సహాయులకు	రు 5	0	0
పోషకులకు	రు 10	0	0	చందాదారులకు	3	0	0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, వెనికేపల్లి.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, చినవీరవెల్లి.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడ్లవరం.
౪ రామలింగుగారు-సెల్లుట్లసాపురసంస్థానముల మేనేజరు- సెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, జామిఅగ్రహారం.
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహాముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్రిఅప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు- నారాయణపురము
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౧ సెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౨ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు; మసీదుపల్లె.
౧౩ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౪ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౧౫ పిళుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౬ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, సిరిసిల్ల.
౧౭ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకొండూరు
౧౮ తిరుమలవల్యాక్ చక్రవర్తి వరదాచార్యులఅయ్యవార్లంగారు-శాతాపురం
౧౯ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, సంగెం
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ సెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, సెల్లుట్ల
౬ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట

—• చందాదారులు. •—

౧ జంధ్యాల చినసుబ్రహ్మణ్యశాస్త్రిగారు- మునిసిపల్ హైస్కూలు తెనుఁగు పండి
[తుఁడు - నర్సారావుపేట.

౨ తాడేపల్లి సంపూర్ణలక్ష్మీనారాయణగారు బి. ఏ., బియల్. - జిల్లాకోర్టువకీలు -
[నర్సారావుపేట.

౩ హిమకుంతల వెంకటనరసింహముగారు - శ్రీపుష్పగిరి సంస్థానాగ్రహారముల
౪ లంకా అంబయ్యశాస్త్రిగారు - అంబాపురము. [రేజంటు - అలవాల.

౫ కన్నెగంటి చినలింగాచారిగారు - స్కూలుత్సేష్టరు.

౬ లంకా వెంకటనారాయణగారు- - పందిరిపాలెము.

౭ అక్కిరాజు వాసుదేవరావుగారు - కరణము - గుత్తికొండ.

౮ గుండేపూడి విశ్వనాథనరసింహముగార్లు - సత్తెనపల్లి.

౯ మన్నెపల్లి వెంకటేశ్వరులుగారు - సబిరిజిష్టరాఫీసుగుమాస్తా - క్రోసూరు.

౧౦ శ్రీగిరిరాజు లక్ష్మీనరసింహముగారు - తాళ్ళూరు.

౧౧ వ్యాకరణము వెంకటేశ్వరావధానిగారు - తాళ్లూరు.

౧౨ భువనగిరి కోదండపాణిగారు - సబ్రిజిష్ట్రారు - క్రోసూరు.

౧౩ తంగెడ వెంకటనారాయణరావుగారు - కరణము - తంగెడ.

౧౪ పుచ్చా పట్టాభిరామయ్యగారు - తుమ్మలచెర్వు

౧౫ సీతారామగ్రంథ భాండాగారము - కందిబండ.

౧౬ ద్రోణా సోమయ్యగారు - సర్వవరము.

౧౭ కంచిరాజు శంభయ్యగారు - కరణము - మల్లారెడ్డిగూడెము.

౧౮ వకీలు వెంకటరెడ్డిగారు - బోడంపహాడు.

౧౯ వకీలు శంకరరావుగారు - మాచాయపేట.

౨౦ ఏరుగొండ నరసింహారావుగారు - కరణము కుక్కడము.

౨౧ రంగరాజు మోతేరామ్‌గారు - ముసలాపురము.

౨౨ సేరి గోవిందరావుగారు - అల్లాదుర్గము.

౨౩ కోటీ నరసంగరావు మొకద్దముగారు - అల్లాదుర్గము.

౨౪ ధోరి అనంతాచార్యులుగారు - అల్లాదుర్గము.

౨౫ కొండంభట్లగారి వెంకన్నగారు - గుమ్మడిదల.

౨౬ శ్రీరామగ్రంథాలయము - అందోలు.

౨౭ సీతారామారావుదేశపాండ్యాగారు - తేరుప్రోలు.

౨౮ చివుకుల వెంకటాచలశాస్త్రిగారు - సికింద్రాబాదు.

౨౯ గడియారము వెంకటశివశాస్త్రిగారు - సంగముజాగర్లమూడి.

౩౦ భాగవతుల సూర్యనారాయణగారు - కొల్లూరు.

౩౧ నైషధము వెంకటేశ్వరావధానులుగారు - కొల్లూరు.

౩౨ బ్రహ్మభట్ల పట్టాభిరామశర్మగారు - గుడివాడ.

౩౩ కాశుమాను సూర్యనారాయణగారు - గుంటూరు.

౩౪ దెందుకూరు బ్రహ్మముదీక్షితులుగారు - గుంటూరు.

౩౫ వేలమూరి వెంకటసుబ్బారావుగారు - డిస్ట్రిక్టుమున్సిబ్ - విశాఖపట్నము.

౩౬ వి. యస్. యన్. లైబ్రరి - తిరుపతి.

౩౭ దంటు లక్ష్మీకాంతరావుగారు - సుద్దపల్లి.

౩౮ శ్రీగిరిరాజు రాఘవయ్యగారు - గుండ్లపల్లి.

౩౯ మైలవరం కృష్ణమూర్తిగారు - కంట్రాక్టరు - ఏలూరు.

౪౦ వుల్చి రామయ్యగారు - పేరికెలపూడి.

౪౧ పాటిబండ సూర్యనారాయణరావుగారు - ప్లీడరు - గుంటూరు.

౪౨ ప్రభల వెంకటసుబ్బయ్యగారు - కలెక్టరాఫీసుక్లార్కు - గుంటూరు.

౪౩ తిరుకోవళ్ళూరి చక్రపాణిగారు - లేబరుపార్టీవోవరుసీయరు.

౪౪ కంభంమెట్టు ప్రసాదరావుగారు - ర్యాలి ఆఫీసు - గుంటూరు.

౪౫ శిష్టా వెంకటకృష్ణయ్యగారు - ప్లీడరు - బెజవాడ.

౪౬ శాకమూరి నరసయ్యగారు - చిర్రావూరుముల.

౪౭ ఇటికాల రాజేశ్వరరావుగారు - వకీలు - కంభంమెట్టు.

౪౮ మంత్రిప్రెగడ భుజంగరావు బహదరు జమీందారుగారు - ఏలూరు.

౪౯ పరుచూరి చినకోటయ్యగారు - బేతపూడి.

౫౦ రామకృష్ణ సమాజము - కడప.

౫౧ చివుకుల వెంకటశాస్త్రిగారు - దేవస్థానపుటాఫీసు - తిరుపతి.

౫౨ జంధ్యాల శివన్నశాస్త్రిగారు - హిందీపండిట్ - గుడివాడ.

౫౩ ఇంగువ వెంకటసీతారామయ్యగారు - ఇందుకూరుపేట.

౫౪ భమిడిపాటి సుబ్రహ్మణ్యముగారు - పెదపులివర్రు.

౫౫ గుండు శేషయ్యగారు - స్కూలుమేష్టరు - చేటపర్రు.

౫౬ మోతే నారాయణరావు బహదరు జమీందారుగారు - ఏలూరు.

౫౭ పూటుకూరు కో॥ వెంకటేశ్వరులుగారు - చీరాల.

౫౮ రాజావిక్రమ దేవవర్మగారు - విజయనగరం.

అభినవసరస్వతి.

సంపుటము ౧౮ | జానపాడు క్షయ సం॥ ఆశ్వయుజమాసము | సంచిక ౭

—♦ కృతివిమర్శనము. ♦—

సాహసిక—ఇది నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫ్ కోర్టు ప్లీడరులగు శ్రీనడింపల్లి వెంకటహనుమంతరావుగారిచే వ్రాసి ప్రచురింపఁబడిన యొక నవల. ఇందలి రచన చాల మృద్వియై చదువఁజదువ నతిమనోహారిణియై కనుపట్టెడు. ఈగ్రంథము చిరకాలము క్రిందనే మాకార్యాలయ మలంకరించియున్నను గార్యబాహుళ్యముచేఁ జదువఁ దీరక యీనడుమ నొకనాఁడు చేతఁబట్టుటయు నాలుగైదు పర్యాయములు తుదవఱకుఁ జదువువఱకు రెండవపనిమీఁదికిఁ జిత్తము ప్రవేశింప కుండెననుటకంటె దీని ప్రాశస్త్యము వేఱ వ్రాయఁజాలను. ఇందుఁ గులశేఖరుఁడను నొక క్షత్రియుఁడు శూరసేనుఁడను నొక యీడువోయిన జమీందారునికి సంప్రాప్తయౌవనయైన తనకూఁతు లీలావతియనుదాని నిచ్చి పెండ్లిచేయుటయు నతఁ డొక సుతుం గనుటయు నడుమ ననేకాద్భుతము లొదవినను దుద కాపిల్లఁడే బుద్ధిమంతుఁడై వంశోద్ధారకుఁడగుటయు లోనగు సంగతులు వర్ణింపఁబడినవి. శూరసేనుఁడు పుత్రుని శత్రువులు హరించిన తరువాతఁ దద్దుఃఖముతోడనే మృతుఁడగుటయు లీలావతి దుర్వ్యసనమునంబడి పగఱచేతఁజిక్కియు మృతుఁడు గాక పెరిఁగి పెద్దయై పేరుమార్చుకొని యాపురమందే సంగీతశిక్షకుఁడుగానున్న తన కొమరునే మోహించి కృతార్థురాలు గాక యాతని జంపించుటకుఁగా ననేకసాహస కృత్యము లొనరించెను. అందువలననే యీగ్రంథమునకు గ్రంథకర్త సాహసిక యను నామము విధించెను. ఈకవి శూరసేనుఁ డేండ్లుచెల్లినవాఁడని యాయనకిచ్చుటకుఁ గులశేఖరుఁడు సందేహించియు ధనవంతుఁడని బిడ్డనే యతనిఁ బెండ్లియాడుట కియ్యకొని నందున నిచ్చెనని వర్ణించియుఁ దలిదండ్రులు ధనపిశాచపీడితులై కూతుండ్ర ముదుసళ్ళ కమ్ముదురనియు హిందూదేశ మింతదుర్గతికివచ్చుట కిదియే ముఖ్యకారణమనియుఁ బదుగురుఁ బాడుపాడుపాటయే పాడి కులశేఖరునియందు దోషారోపముచేయుట విచార్యము. మనోత్సాహము గౌరవనీయములు వివేచనజ్ఞానము వివక్షత స్నేహితము యౌవనము దరిద్రము యజమాని వృద్ధాప్యము మున్నగు కొన్ని వ్యాకరణదోషము లున్నను నుపమోత్ప్రేక్షాద్యర్థాలంకారములతోడను ముక్తపదగ్రస్తాది శబ్దాలంకారములతోడను నిబిడీకృతములైన స్త్రీపురోద్యానాదివర్ణనలు గలిగి యవియును బురాణఫక్కినిగాక యద్యతనఫక్కి ననుసరించి కనులఁగట్టినట్టు లనుభావ్యమానవిషయములై యుండుటవలన నీనవల చాల మనోహరముగానున్నదని నొక్కి వక్కాణించుచున్నవాఁడను. దీనివెల 0-12-0 వలయువారు గ్రంథకర్తకు వ్రాసికొనవచ్చును.

ఓటు

ఉ॥ ఓటనఁ బ్రాణమానముల ♦ నొక్కనిచేనిడి మూఁడువత్సరా
ల్వా టతఁ డేమిచేసినను ♦ మాఱుపచింపఁగరాదు కాన మీ
రోటునొసంగువేళ మది ♦ నోటమి స్నేహము ముఖ్యబంధువర్
మాటలు గట్టిపెట్టి జన ♦ మాన్య దయామయు రాజకీయతం
త్రాటవిధానధీసచివు ♦ స్వార్థపరాయణదూరగున్ నిరా
ఘాటవిహారుఁ జూచి చెలి ♦ కారముఁ జూపుట సార్థకమ్ము, తా
టోటులఁ దక్కులన్ బడుచు ♦ నోడ కనర్హునకిచ్చిరేని యా
యోటు దురంతదుఃఖసమ ♦ దుగ్రతరంబగు పాముకాటు ము
మ్మాటికి, జీవనాళులఁ గ్రమ ♦ మ్మునఁ ద్రుంచెడు గత్తివేటు, బా
హాటపుదేశవాసుల మ ♦ హాశయపాళికి నీటిపోటగున్. ౧

చ॥ బిరుదములందఁగోరి తన ♦ పేరుప్రతిష్ఠల పెంపుగోరి య
చ్చరము శుభం బభంబెఱుఁగఁ ♦ జాలని రైతుల పజ్జఁజేరి సో
దరులమటంచు స్వార్థపర ♦ తన్ మితిమీఱి కులాభిమాన మే
మఱకుఁడటంచుఁ బోరెడు ♦ మానిసి యోటున కర్హుఁడౌనొకో ॥ ౨

చ॥ నిరుపమసత్యశీలగుణు ♦ నిర్మలవర్తను నీతికోవిదున్
బరహితకార్యసంఘటితుఁ ♦ బ్రాజ్ఞుని శాంతు జనానుకూలు సే
మఱకయె యోటుకర్హుఁడని ♦ పల్కుట న్యాయముగాని యార్జనా
పరుఁ గపటానురాగు జన ♦ భావవిభంజనుఁ గోరుటర్హమే ? 3

పోతన - భాగవత ప్రశంస.

రాధామాధవయో ర్జయంతి యమునాకూలే రహఃకేళయః। - సేలనయ్యగారు భాగవతము నొక కావ్యముగాఁ బరిగణించి విమర్శించుట యసమంజసము. పురాణలక్షణము కావ్యలక్షణమునకు భిన్నమైనది. పురాణములలోఁ గూడ భాగవతము విలక్షణమయినది. ప్రబంధకవులను వారి కావ్యములలోని పచ్చిబూతులను గుఱిఁజేయుట మాని భాగవతముపై దాడివెడలిరి. మన వాఙ్మయములో శాస్త్రనియమములుగలవు. విషయము ప్రయోజనము నధికారి మొదలగు వానిని గుర్తింపకయే మంచిచెడ్డలను విచారించఁగూడదు. భాగవత మెవరికొఱకే ప్రయోజనముతో వ్రాయఁబడినది? పాఠశాలవిద్యార్థులకొఱకా? శృంగారరసవిలాసములఁ జదివి యానందించఁగోరు రసికశేఖరులకొఱకా? లేక ప్రాయోపవిష్టుఁడయిన పరీక్షిత్తువంటి ముముక్షువులకొఱకా? "ఏకక్రియా ద్వ్యర్థకరీ బభూవ" యని సామాన్యప్రయోజనములుండిన నుండుఁగాక.

భాగవతము.

శ్రీమద్భాగవతము శ్రీకృష్ణలీలామృతమును వెదజల్లుటచే భారతవర్షములోని కోట్లకొలఁది ప్రజలకు దుఃఖభూయిష్ఠమగు సంసారమునకు జీవకళను బ్రసాదించునదై భవ

బంధమోచనహేతువై యమందానందదాయకమై యలరారుచున్నది. విశేషించి యీ కలిలో భాగవతము తప్ప వేఱుగతి లేదు. "చ॥ అలసులు మందబుద్ధిబలు లల్పతరాయువు లుగ్రరోగసంకలితులు మందభాగ్యులు సుకర్మము లెవ్వియుఁ జేయఁజాలరీ। కలియుగమందు మానవులు గావున నెయ్యది సర్వసౌఖ్యమై।యొలవడు నేమిటంబొడము నాత్మకు శాంతి మునీంద్ర! చెప్పవే." భాగవతము జ్ఞాన కర్మ యోగ వైరాగ్యాది తత్త్వములను బోధించుచు వచ్చినను భక్తియోగమును బ్రధానముగాఁ జెప్పుచున్నది. "భగవద్గుణగరిమగ్రథనరూపగ్రంథశ్రవణజనితద్రుతిరూపాయాం మనోవృత్తౌ సర్వసాధనఫలభూతాయాం గృహీతభగవదాకారాయాం విభావానుభావవ్యభిచారి సంయోగేన రసరూపతయాభివ్యక్తౌ భగవదాకారతారూప వృత్త్యాఖ్యస్థాయీభావః పరమానందసాక్షాత్కారాత్మకః ప్రాదుర్భవతి సఏవ భక్తియోగ ఇతి." అట్టిదానిని బ్రతిపాదించు గ్రంథమును బోతన భూతదయాపరుఁడై సంస్కృతపరిచయములేని వారలను దరింపఁజేయుటకుఁ దెనుఁగున రచించెను. సంస్కృతము కంటెను దెనుఁగు భాగవతము రసవత్తరమని పెక్కురు పెద్దల యభిప్రాయము.

ఆహా! సృష్టివైచిత్ర్యము. ఏవి నేలనయ్య గారికిఁ బచ్చిబూతులో యవి భక్తులకుఁ బరమపవిత్రమైన కథలుగదా! "స్తేయం హారే స్వారతి యస్య నవనీతచౌర్యం జారత్వమస్య గురుతల్పకృతాపరాధమ్...సపునాతుకృష్ణః" "రమతే యమునాపులినవనే విజయీ మురారిరధునా...కలియుగచరితం న వసతు దురితం" "రాధాముఖారాధనసుధాపం సచ్చిదానందరూపం..."

భిన్న దృష్టి

హైందవేతరులకు నీతిబాహ్యముగఁ దోఁచు భాగములను మనగ్రంథములలో నుండి తీసివేయవలెను గాఁబోలు. వారినుండి మనము నేర్చుకొనవలసిన వైషయికశాస్త్రములు రాజ్యాంగవిధానములు దండనీతి మొదలగునవి కలవు. కాని యాధ్యాత్మికవిద్యను దదాధారభూతమగు వాఙ్మయమును జిత్రకళలను వారి యిష్టానిష్టముల ననుసరించి సంస్కరింపఁబూనుట యాత్మవినాశకరము. మతమునకును వాఙ్మయమునకును నన్యోన్యాశ్రయసంబంధముగలదు.

కౌపీనధారణము మనలో నేరము గాదు. అట్టివానిని పాశ్చాత్యులు పిచ్చియాస్పత్రికిఁ బంపుదురు. పాశ్చాత్యస్త్రీల స్వాతంత్ర్యజీవనము పరపురుషకరస్పర్శన వనవిహారరంగస్థలీయచుంబనాశ్లేషాదులనుజూచి వారు నీతిబాహ్యులని మనము ననఁగలమా! కీర్తిశేషులగు వ్యాసమూర్తిశాస్త్రులుగారు కాలేజి తరగతులలో నొకశ్లోకమును జదువుచుండెడివారు. దాని తాత్పర్య మిది—మళయాళపుఁ బండితునిఁజూచి యాంధ్రుఁడు, "అయ్యా! మీ దేశపు స్త్రీల కౌచిత్యము తెలియదు. ఊర్ధ్వకాయమున గూఢముగ నుంచవలసిన

కువయువములను బయలుపఱచితిరగుదురు. నిడుదలై వట్రువలగు వారి కుచములనుఁ జూచిన మాకు మన స్స్వాస్థ్యమును” అనిన నాతఁడు “నిజమే భోగ్యములగు వస్తువులఁ జూచిన నట్లే, మీతరుణులు దొండపండువంటి యధరోష్ఠమును బయలుపఱచి తిరుగుటచే మా కెంతనోరూరునో తెలియునా ?” అనెను. ప్రతిదేశమునకును బ్రతి నాగరికతకును బ్రతివాఙ్మయమునకును గొన్ని విలక్షణములుగలవు. వానిని వేర్వేఱుదృష్టితో విమర్శించఁగూడదు.

పాశ్చాత్య గంధము.

మనవాఙ్మయమునెడలను మనమతమునెడలను భక్తిగౌరవములుగలవార లిట్టియాక్షేపణలనుఁ జేయరు. పాశ్చాత్యభావగంధమును విశేషముగ నాఘ్రాణించుటచే నిట్టి విపరీతపుటూహలు జనించుట సహజమే. ఈవిపరీతభావము లశాస్త్రీయములు ననార్షములునగుటచే హానికరములుగనుక వ్యాపించకుండునుగాక యను నాశయముతో నీవ్యాసము వ్రాయఁబడినది.

గూఢార్థములు.

వ్యాఖ్యాతలు తలలువిఱిచి యీబూతుపనుల కంతరార్థములు కల్పించినారఁట ! ఏమిసాహసము. “శ్రీచైతన్యస్వామి శ్రీవల్లభాచార్యులు శ్రీజయదేవులు శ్రీనారాయణతీర్థులు శ్రీసిద్ధేంద్రయతి శ్రీధరాచార్యులవంటి వ్యాఖ్యాతలమాట లటుండనిండు ...... వీరలందఱుఁ బిచ్చివారలే పోనిండు వీరలతోనేమి ? శ్రీ వివేకానందస్వామి యేమి వ్రాసెనో చూడుఁడు. “Often it so happens that divine lovers who sing of this divine love accept the language of human love in all its aspects as adequate to describe it. Fools do not understand this; they never will. They look at it only with the physical eye. They do not understand the mad throes of this spiritual love. How can they ? ... ... Aye the true spiritual lover does not rest even there; even the love of husband and wife is not mad enough for him. The Bhaktas take up the idea of illegitimate love, because it is so strong etc......Human language cannot describe how Kristna in the groves of Vrinda, was madly loved, how at the sound of his voice the ever blessed Gopis rushed out to meet him, forgetting every thing, forgetting this world, and its ties, its duties, its joys and its sorrows.”

అత్త యల్లునితో యమునాసైకతమున విహరించుట యెంతపాపకృత్యము! అరవిందయోగి యేమివ్రాసెనో చూడుఁడు. " Do you remember the story of Sree Kristna and the Gopis ...... Apart from the **devotional meaning** of the story, which you know, it is a good image of His world Lila. He is **Sarva** every one, each **Purusha** with his apparently different Prakriti and at the same time He is the Purushothama who is with Radha, the Paraprakriti.

పాపము, లోకములో నెంతమందిపిచ్చివారలున్నారు! వీరిసంఖ్య యింకను వృద్ధియైన బాగుగానుండును. పిచ్చి కాకేమి? విషయానందము సులభసాధ్యమయి యుండ దానిని విడిచి యవాఙ్మానసగోచరమగు నెద్దానినో ప్రేమించుట పిచ్చి కాదా? కొంతవఱకు శ్రీశుకులు పోతనలే సమాధానము చెప్పికొనియున్నవారలు.—

" ఆ॥ గోపజనములందు గోపికలందును । సకలజంతులందు సంచరించు
నామహాత్మునకుఁ బరాంగన లెవ్వరు । సర్వమయుఁడు లీల సలిపెఁగాక. "

చూచుటకుఁ జిన్న మాట లీల- దీనియం దెంతయర్థ మిమిడియున్నది!

మనమతగ్రంథములను విమర్శించుటలో గొప్పపొరపాటేమనిన సంగతిసందర్భములన్నిటిని గుర్తించక కొన్నివిషయముల నెత్తిచూచుటయే. మనకథానాయకుని యెప్పటివయస్సును మఱవఁగూడదు. శ్రీకృష్ణమాయనుండి తరించుటకు వ్రాయఁబడిన శ్రీకృష్ణమాయను వర్ణించు గ్రంథమునకు నామాయకులోనై మాయమాయయర్థములను గల్పించుట సహజమే.

పచ్చిశృంగారము.

జయదేవుని గీతగోవిందకావ్యమును జూచిన దానిని బహిష్కరింపించియుందురు (Proscribe). అయ్యో, మొదటినుండి చివరవఱకుఁ బచ్చిబూతులు.

శ్రీసతి కచకుచములను భక్తులు స్మరించుట యౌచిత్యలోపమఁట, రసభంగమఁట! రసమననేమి? " రసో వై సః " తల్లియొక్క కుచములు స్తన్యమిచ్చి పోషించుటచేఁ బ్రేమరసమునకు స్థానములు. భార్యయొక్క కచకుచాదులు శృంగారరసమున కాలంబన విభావములు. భక్తులు తల్లియొక్క యవయవములను స్మరించు టనౌచిత్యమెప్పటికిని గాదు. విశేషించి దేవతాధ్యానములోఁ గుచభావనఁ జేయుచున్నారు. విషయికవాసన లాసమయమున (by association of ideas) వాసనాబలీయతచే రాకుండుటకుఁగానే వానిని దలఁచు మనవారు దైవికస్తోత్రములలో వాడుచున్నారు. శ్రీపరదేవత యెట్లు భావింపఁబడుచున్నదో చూడుఁడు.

" నాభ్యాలవాలరోమాళి లతాఫలకుచద్వయా, లక్ష్మరోమలతా ధారతా సమున్నేయమధ్యమా, స్తనభారనమన్మధ్య పట్టబద్ధవళిత్రియా - కుచోన్నతే కుంకుమ రాగపూర్ణే - గంభీరావర్తనాభిః స్తనభరనమితా ; ఇటువంటివి యనేకములు గలవు. ఇంతయేల ? సున్నితపు టౌచిత్యజ్ఞరసికులువాడు నీచోపమనుం జూడుఁడు. సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయమ్. బ్రహ్మభార్య, వాగ్దేవి, పూజ్యురాలు, అంతటితోఁ జాలించిరా ? ఏక మాపాత మధుర మన్య దాలోచనామృతం.

పఠనీయగ్రంథనిర్ణయసభవారు నిర్ణయగ్రంథములలోని కావ్యనాయికల కచకుచాదులను బీఁకివేసిన నొకప్పుడు సమంజసమగును. ఏలయన, చదువువారు మంచిచెడ్డ లెఱుఁగని యువకులు, భావప్రేరితాలు - అంతియ కాని బ్రహ్మచర్యమునుఁ బెద్దగాఁ బరిగణించుచు వైషయికరసమును బుటముఁ బెట్టి పెట్టి బ్రహ్మానందరసములో సమన్వయముఁ జేయు మన వాఙ్మయములో నిట్టివ్రాఁత లనర్థదాయకములు గావు. (లౌకికరసేతు విషయాచ్ఛిన్నస్యైవ చిదానందాంశస్య స్ఫురణా త్తత్రానందస్య న్యూనతైవ)

నీతియెడ వీరి కింతపట్టుదలయుండుట మంచిదే. కావ్యాలాపాంశ్చ వర్జయే త్తను న్యాయము ననుసరించి కావ్యములనే నిరసించనిండు.

ఈ వ్రాఁతలే లోకములోని వ్యభిచారమునకుఁ గారణమఁట. కంచుకోత్సవములఁట ! ఏమేమియో వ్రాసిరి. ఎంతసాహసము ! మహాపాతకములను జేసిన మానవులను సహితము పూతపాపులను జేయు - ఎట్లు ? సకృచ్ఛ్రవణమాత్రేణ - శ్రీకృష్ణలీలామృతకథలు చదివి యేకొలఁదిమందియో పాడైన నగుదురుగాక. దేవాలయములకుఁ బవిత్రతీర్థములకు వేనవేలు హైందవు లన్నిజాతులవారలు స్త్రీపురుషులు భక్తితో సేవించుటకుఁ బోవుదురు. అట్టిచోట్లకు స్థలసంకోచగమనాగమన పరస్పరసంఘట్టన కుతూహలులు నార్ద్రవస్త్ర బహిర్గతావయవ సందర్శనాభిలాషులుఁ బోఁగలరను భయముచే దేవళములను బడఁగొట్టఁగలమా ? తీర్థములను మాన్పఁగలమా ? అట్టివారల కింద్రియనిగ్రహమును బవిత్రమార్గమును భగవంతుఁ డనుగ్రహించునుగాక.

ఇంకొక విశేషము. శృంగారరసాస్వాదనకై తమమిత్రు లాయాకథలను జదువుట వారెఱుంగుదురఁట. నిజమైయుండనోపు. ఆయావర్ణన లందుకొఱకే వ్రాయఁబడినవేమో ! నేను శ్రీకృష్ణపరమాత్మ గోపికలతో నిజముగా బృందావనములోఁ గ్రీడించినాఁడను నమ్మకముగలవారిలో నొకఁడను—చేఁదుగానుండు మాత్రలను దత్త్వపరాఙ్ముఖులచే మ్రింగించుటకై వ్రాసిన తేనెపూఁతలు కావు. పోనిండు. కోవెలమీఁది బొమ్మలను జూచుటకైనను భగవత్పరాఙ్ముఖులగు రసికులు కోవెలలో నడుగు పెట్టనిండు. దేవునిసాన్నిధ్యమునకుఁ గొంచెము దగ్గఱగుదురు.

శాంతంపాపం. శాంతంపాపం.

రాధా పునాతు జగదచ్యుతదత్తచిత్తా । మంథాన మాకలయతే దధిరిక్త పాత్రం.

నసంశయః॥ పార్థులు పాండురాజకుమారులైనట్లు నాకును ధర్మ ముచేఁ గుమారులు. నాకుమారులకీ రాజ్యమందుఁగల స్వత్వము పాండవులకును గలదు. ఇందుకు సంశయము లేదని ధృతరాష్ట్రుఁడు విదురునితోఁ జెప్పెను. పాండవులయందు క్షేత్రజత్వప్రయుక్తన్యూన తయే యున్న యెడల ధృతరాష్ట్రు ఔరసులుగనుక నా కుమారులే రాజ్యార్హులు క్షేత్రజులు కానఁ బార్థులు రాజ్యార్హులు కారని చెప్పి యుండును గనుక సర్వవిధముల రాజ్యార్హులగు పాండవులపై ద్వేషిం చుటయే భీష్మాదులకు దుర్యోధనాదులపై ద్వేషమునకు హేతువు. ఉద్యోగపర్వము, అధ్యాయము ౧౦౩॥ శ్లో॥ సత్వం పాప మతిక్రూరం పాపచిత్త మచేతసం। అనుశాధి దురాత్మానం స్వయం దుర్యోధనం నృపం॥ పాపబుద్ధిగలిగి వివేకరహితుఁడగు దుర్యోధనుఁడు నాకు వశుఁడు కాఁడు, నీవే శిక్షింపుమని శ్రీకృష్ణునితో ధృతరాష్ట్రుఁడనెను. ఈవిధముగా ధృతరాష్ట్రుఁడు దుర్యోధనుఁడధార్మికుఁడు పాపా త్ముఁడని యంగీకరించెను. ఉద్యోగపర్వము అధ్యాయము ౧౨౯ గాంధారీ॥ శ్లో॥ నిగృహ్య సుహృదాంమన్యుం శాధి రాజ్యం యథో చితం। స్వమంశం పాండుపుత్రేభ్యః ప్రదాయ భరతర్షభ॥ పాండ వుల భాగమును బాండవులకిచ్చి స్నేహితులకుఁ గోపము రాకుండ వర్తించి రాజ్యము పాలింపుమని గాంధారి దుర్యోధనునితోఁ జెప్పెను. ఈవిధముగా దుర్యోధనుఁ డర్ధరాజ్యమును బాండవులకీయకుండుట యధర్మమని గాంధారియు నంగీకరించినది. శ్లో॥ యచ్చత్వం మన్యసే మూఢ భీష్మద్రోణకృపాదయః। యోత్స్యంతే సర్వశక్త్యేతి నైతదద్యో పపద్యతే॥ సమంహి రాజ్యం ప్రీతిశ్చ స్థానంహి విదితాత్మనాం పాండ వేష్వథయుష్మాసు ధర్మస్త్వభ్యధికః స్తతః॥ భీష్మద్రోణ కృపాదులు నాపక్షమున సర్వశక్తులతో యుద్ధము చేయుదురని తలంచెదవేమో అటుతలంచకుము. వారలకు మీ రుభయులు సములు. పాండవపక్ష

మందు ధర్మ మధికము. అనిచెప్పెను. శ్లో॥ త్వం హ్యేవాత్ర భృశం గర్హ్యో ధృతరాష్ట్ర! సుతప్రియః జానన్ హి పాపతామస్య తత్ప్రజ్ఞా మనువర్తసే॥ అని దుర్యోధనుఁడు పాపాత్ముఁడు. అతని మాట వినవలదని గాంధారి భర్తతోఁ జెప్పెను. ఇటుల భీష్మద్రోణాదులు పాండవులఁ బ్రేమించుటకు వారి ధార్మికత్వమే హేతువని దుర్యోధనుని తలిదండ్రులుగూడ నంగీకరించినప్పుడు కారణాంతరము నన్వేషించుట యనుచితము.

౮, ౯ ప్రశ్నల కుత్తరము.

దుర్యోధనుఁడు రాజనీతి కుశలుఁడు. ఈసంగతిని శ్లో॥ సఖీనివ ప్రీతియుజోనుజీవిన స్సమానమానాన్ సుహృదశ్చ బంధుభిః। స సన్తతం దర్శయతే గతస్మయః కృతాధిపత్యామివ సాధుబంధుతాం॥ దుర్యోధనుఁడు భృత్యుల స్నేహితులతో సమముగను స్నేహితులను బంధువులతో సమముగను, బంధువులను ప్రభువులనుగాను గౌరవించెనని భారవి వర్ణించియున్నాఁడు. సుయోధనుఁడు పాండవభీతుండగుటం జేసి భీష్మద్రోణాదులు తమవద్దనే యుండున ట్లాదరించి నిలుపుకొనెను. పాండవులు మహాబలులగుటం జేసియు భీష్మద్రోణాదులఁ దమవద్దకు రప్పించుకొనినయెడల మిత్రభేదముకలుగుననియు నుపేక్షించిరి. ద్యూతానంతరము పాండవులు రాజ్యభ్రష్టులైనందున నట్టియవకాశమే ఘటించలేదు. ఇంతకాలము దుర్యోధనునిచేఁ బోషింపఁబడి యుద్ధకాలమున దుర్యోధనుని విడనాడుట న్యాయముగాదనియెంచి భీష్మద్రోణాదులాతనిపక్షముననే యుండిరి. నీపక్షము న్యాయ్యముకాదు. నీకు జయముకలుగదని పలుమారులు దుర్యోధనునితో వ్యక్తముగాఁబలికిరి. శ్లో॥ అర్థస్యపురుషోదాసో దాస స్త్వర్థో నకస్యచిత్। ఇతిసత్యం మహారాజ బద్ధోస్మ్యర్థేనకౌరవైః॥ అర్థమునకుఁ బురుషుఁడు దాసుఁడు. అర్థ మెవ్వనికిని దాసుఁడుకాదు. ఇదినిజము. కౌరవులచేత నే నర్థమూల

మునఁ గట్టఁబడితినని భీష్మద్రోణాదులు ధర్మజునితోననిరి. ఇది మే మర్థపరతంత్రులమని చెప్పుటకాదు. ఇపుడు దుర్యోధనపక్షము వదలిన యెడల మాకుఁ గృతఘ్నతాదోషము ఘటించును. మే మాపక్షముననే పోరాడెదము. మా మనఃపూర్వకముగా ధార్మికుఁడవగు నీకు క్షేమచిన్తనము చేయుదుమని చెప్పిరి. కాన భీష్మద్రోణాదులు స్వార్థపరులును గారు. ధర్మజుఁడు లుబ్ధుఁడునుఁ గాఁడు.

6. వ ప్రశ్నకుత్తరము.

భీష్మద్రోణులజేయులు. తాముండినపక్ష మధర్మమని వారికిఁ దెలియును. ధర్మమే జయమందవలెనని వారి సిద్ధాంతము. తాము హేతులు కానిది ధర్మజునకు జయము రాదు. గనుక దమ మరణోపాయములను దామే చెప్పిరి. కర్ణుఁడు ధర్మజుపక్షమునఁ జేరినయెడల దుర్యోధనుఁడు యుద్ధోత్సాహవిముఖుఁడగును. దానంజేసి లోకమునకు క్షేమము కలుగునని భీష్ముఁడు కర్ణుని పాండవపక్షమునఁ జేరుమని చెప్పెను. కాని దుర్యోధనునిపై ద్రోహబుద్ధిచేఁ గాదు గనుకనే భీష్మపర్వము, అధ్యాయము ౧౨౮ శ్లో॥ సంగచ్ఛత్వై ర్మహాబాహో మమచే దిచ్ఛసి ప్రియం మయాంభవతు నిర్వృత్తం వైర మాదిత్యనందన। పృథివ్యాం సర్వరాజానో భవన్త్వద్య నిరామయాః॥ నీవు నాకుఁ బ్రియముచేయ నిశ్చయించితివేని పాండవులలోఁ జేరుము. వైరము నాతో సమాప్తమగుఁగాక. పృథివిలోని రాజులందఱు నిరుపద్రవులగుదురుగాక అని పల్కెను. నీసహాయమున దుర్యోధనుఁడు పాండవులతో విరోధించుచున్నాఁడు నీవు పాండవులలోఁ జేరినయెడల సంధి కిచ్ఛగించును. అప్పుడు యుద్ధము నిలిచిపోవును. రాజులకందఱకు క్షేమముకలుగును, అని చెప్పెను. కాని పాండవులలోఁ జేరి దుర్యోధనున కపకారము సేయుమని కృతఘ్నతను బోధించియుండలేదు. భీష్మద్రోణులు ధర్మజపక్ష

పాతులని దుర్యోధనునకు దృఢముగాఁదెలియును. ఇటులఁ దెలిసియు వీరి నెందుకు వదలలేదు ? దుష్టుఁడగు సుయోధనుఁడు వీరివలనఁ బాండవపక్షమున కేమాత్రము నష్టముకలిగినను దానికే సంతసించెదనని తలఁచెను. అటులే జరిగెను. కర్ణశల్యులు కుంతీధర్మజులకుఁ దామిచ్చిన వరప్రకారము వర్తించిరి. కనుక వారి ప్రవర్తనములలో లోపమేమియును లేదు.

7 వ ప్రశ్న కుత్తరము.

భీమునకు విషము పెట్టించినట్టియు లాక్షాగృహదహనోద్యోగము చేసినట్టియు దుర్యోధనుఁడు తనకు సాధ్యమైనయెడల నెందఱనైన నన్యాయముగా జంపించువాఁడే. సౌప్తికవధానన్తర మశ్వత్థామ ధృష్టద్యుమ్నాదుల నిద్రాసమయమున వధించితివని చెప్పినప్పు డట్టియుకార్యము నేలచేసితివనుటకు మాఱుగా శ్లో॥ నమే౽కరోన్మాగాంగేయః నకర్ణో నచ తేపితా యత్త్వయాకృపభోజాభ్యాం సహితేనాద్యమేకృతం॥ భీష్మద్రోణకర్ణు లెవరును నీవుచేసినంత ఘనకార్యము చేయలేదని శ్లాఘించెను. కనుక సాధ్యముగాక యూరకుండెను. అందఱినునన్యాయముగాఁజంపుటయందు దుర్యోధనునకు సంకల్పముకలదనుటకు సందేహము లేదు.

8 వ ప్రశ్న కుత్తరము.

దుర్యోధనదుశ్శాసనవధలు ప్రతిజ్ఞానుసారము జరిగినవి. భీష్మద్రోణాదు లజేయులుగనుక వారియాజ్ఞాప్రకారమే వారిని జయించిరి. మఱికొందఱిని జయించుటలోఁ గొన్నియక్రమములున్నను నక్రమస్థుల నక్రమముగా వధించిరిగాన నదియు దోషముగాదు. శ్లో॥ ధర్మవ్యుచ్ఛిత్తిమిచ్ఛన్తో యేధర్మస్య ప్రవర్తకాః। హంతవ్యాస్తే దురాత్మానో దేవైర్దైత్యాఇవోల్బణా॥ ఏకంహత్వా యదికులే శిష్టానాంస్యాదనామయం। కులంహత్వాథ రాష్ట్రంచ నతద్వృత్తోపఘాతకం॥

యోహి పాపసమారంభః కార్యే తద్భావభావితః। కుర్వన్నపి తథైవస్యా త్కృత్వాచ నిరపత్రపః॥ తస్మిం స్తత్కల్మషంసర్వం సమాప్తమితి నిశ్చితం । త్వంతు శుక్లాభిజాతీయః పరదోషేణకారితః॥ అనిచ్ఛమానః కర్మేదం కృత్వాచ పరితప్యసే। అశ్వమేధోమహాయజ్ఞః ప్రాయశ్చిత్త ముదాహృతం॥ అని శాంతిపర్వమునఁ జెప్పఁబడినరీతి నధార్మికులగు కౌరవుల నధర్మముగా వధించినను దోషముండదు. దేవత లధార్మికులగు రాక్షసుల నటులే వధించిరి. పరదోషమువలన ననిచ్ఛతో యుద్ధమందుఁ బ్రవర్తించి యుద్ధానంతరము పశ్చాత్తప్తుఁడై యశ్వమేధాదిప్రాయశ్చిత్తములఁ జేసికొనిన ధర్మజుఁడు శుద్ధుఁడనుటకు సంశయింపఁబని లేదు. దుర్యోధనోరుభంగకాలమున దుర్యోధనుఁ డన్యాయముచే భీష్మద్రోణ కర్ణభూరిశ్రవఃప్రభృతుల సంహరింపఁజేసితివని శ్రీకృష్ణుని నిందించెను. దానికి శ్రీకృష్ణభగవానులు నీవు జ్ఞాతుల కర్ధరాజ్యమీయక యన్యాయద్యూతముచేఁ బరాజితులం జేసితివి. మహారాజపుత్రియు వీరపత్నియు నగు ద్రౌపదికిఁ గేశవస్త్రాకర్షణముఁ జేయించితివి. విషప్రదాన లాక్షాగృహదాహ కూటయుద్ధాభిమన్యువధాదికముఁ జేయించితివి. ఇట్టినీ దోషములచేతనే భీష్మద్రోణాదులు నిహతులైరి. మేముచేసిన యకార్యములన్నియు నీదౌర్జన్యమువలననే జరుపఁబడినవి. అధార్మికుల నధర్మముచే వధించినను దోషములేదు. బృహస్పతినీతిశాస్త్రము శుక్రనీతియు నీయర్థమును జెప్పెడిని. నీ కాశాస్త్రములు తెలియవు. నీవు వృద్ధుల సేవించ లేదు. నీవు చేసిన దుష్కర్మములఫలము నీ వనుభవించుచున్నావు. అని సమాధానము చెప్పెను. ఆశ్లోకముల నుదాహరించుచున్నాను. శల్యపర్వము, అధ్యాయము ౬౧॥ వాసుదేవఉవాచ॥ శ్లో॥ తవైవదుష్కృతై ర్వీరౌ భీష్మద్రోణౌ నిపాతితౌ। కర్ణశ్చ నిహత స్సంఖ్యే తవశీలానువర్తకః॥ యాచ్యమానోమయామూఢ పిత్ర్యమంశం నదిత్ససి। పాండవేభ్యస్స్వరాజ్యంచ లోభాచ్ఛకునినిశ్చయాత్॥

విషం తే భీమసేనాయ దత్తం సర్వేచ పాండవాః। ప్రదీపితా జతుగృహే మాత్రా సహ సుదుర్మతే॥ సభాయాం యాజ్ఞసేనీచ క్లిష్టా ద్యూతే రజస్వలా। తథైవ తావదుష్టాత్మ న్వధ్య స్త్వం నిరపత్రపః॥ అనక్షజ్ఞంచ ధర్మజ్ఞం సౌబలేనాక్షవేదినా। నికృత్యా యత్పరాజైషీ స్తస్మాదసి హతో రణే॥ అభిమన్యుశ్చ యద్బాల ఏకో బహుభిరాహవే। త్వద్దోషైర్నిహతః పాప తస్మాదసి హతో రణే॥ యాన్యకార్యాణి చాస్మాకం కృతానీతి ప్రభాషసే వైగుణ్యేన తవాత్యర్థం సర్వంహి తదనుష్ఠితం॥ బృహస్పతే రుశనసో నోపదేశ శ్శ్రుతస్త్వయా వృద్ధా నోపాసితాశ్చైవ హితం వాక్యం నతే శ్రుతం॥ లోభేనాతిబలేన త్వం తృష్ణయాచ వశీకృతః కృతవానసి కార్యాణి విపాకస్తేషు భుజ్యతాం॥ ఈశ్లోకము లీయర్థము చెప్పెను. అటుపైన దుర్యోధనుఁడు నే నధ్యయనముఁ జేసితిని. యథావిధి దానముల నాచరించితిని. సాగరాంతభూమిని బాలించితిని. శత్రువుల నవమానించితిని. క్షత్రియులకిష్టమగు యుద్ధమందుఁ బ్రాణత్యాగము చేయుచుంటిని. దేవార్హములును మనుష్యసులభములును గాని భోగముల ననుభవించితిని. స్నేహితులతోడను దమ్ములతోడను గూడి స్వర్గమున కేగుచున్నవాఁడను. నాకంటె నదృష్టశాలి యెవఁడు? మీరు విహతసంకల్పులై దుఃఖించుచు జీవించుఁడు. అనిపలికెను. దుర్యోధనః॥ శ్లో॥ అధీతం విధివద్దత్తం భూః ప్రశాస్తా ససాగరా। మూర్ధ్ని స్థిత మమిత్రాణాం కోను స్వంతతరో మయా, యదిష్టం క్షత్రబంధూనాం స్వధర్మమనుతిష్ఠతాం తదిదం నిధనం ప్రాప్తః కోను స్వంతతరో మయా॥ దేవార్హా మానుషా భోగాః ప్రాప్తా అసులభా నృపైః। ఐశ్వర్యంచోత్తమం ప్రాప్తం కోను స్వంతతరో మయా॥ ససుహృత్సానుజశ్చాహం స్వర్గం గంతా యమచ్యుత॥ యూయం విగతసంకల్పా శ్శోచంతో వర్తయిష్యథ॥ అను శ్లోకము లీయర్థమును జెప్పెను. ఈదుర్యోధన వాక్యావసానమందుఁ బుష్పవృష్టియు దేవదుందుభినిర్ఘోషము నప్సరోనర్తనము మొదలగు నద్భు

ములు జరిగియుండెను. దుర్యోధనుఁడు శత్రువులఁ బరాభవించి యఖండభూమండలము పాలించెను. అధ్యయనముచేసెను, మహాదానములం జేసెను. యుద్ధమందు సపరివారుఁడై హతుఁడగుచున్నాఁడు. ధర్మజాదులు బంధువియోగముచే దుఃఖితులై జీవించెదరు. ఇదియంతయు సత్యమని మన మీదేవతానుమోదనమువలన గ్రహింపనగును. గాని దుర్యోధనుఁడు పాండవులకు భాగమీయకుండుట ధర్మమనియు ద్రౌపదీకేశవస్త్రాకర్షణాదికము ధర్మమనియుఁ గాదు. ఒకప్పుడు పాండవులు భీష్మద్రోణాదుల నక్రమముగా సంహరించిరని యభిప్రాయము కావచ్చును. దానికి శ్రీకృష్ణభగవానులు ధర్మయుద్ధముచే భీష్మాదుల జయించుట యెవ్వరికిని సాధ్యముగాదు. అధర్మపక్షావలంబులగు భీష్మాదుల మాయాయోగముచేత నేను సంహరింపఁజేసితిని. ఇటులఁ జేసితిమేయని మీరు చింతించవలదు. బలాధికులును నధార్మికులు నగు శత్రువుల మాయోపాయమున వధింపవచ్చును. రాక్షసులను వధించునపుడు దేవత లీమార్గము నవలంబించిరి. పూర్వుల ప్రకారము మనము వర్తించుచున్నాము. అని పాండవుల కాజ్ఞయిచ్చెను. శ్లో॥ నచవో హృది కర్తవ్యం యదయం ఘాతితో రిపుః। మిథ్యావధ్యా స్తథోపాయై ర్బహవ శ్శత్రవోఽధికాః। పూర్వైరనుగతో మార్గో దేవైరసురఘాతిభిః। సద్భిశ్చానుగతః పంథాస్ససర్వైరనుగమ్యతే। అను శ్లోకము లీయర్థమును జెప్పుచున్నవి. దుర్యోధనుఁడు రావణాదులవలె సకలజనాపకారి కాఁడు. తాను శత్రువులుగా భావించిన పాండవుల కెంతటి యధర్మములనైనఁ జేయుటకు జంకకుండెను. బలరాముఁడు పౌరాణికుఁడగు సూతుఁడు తానువచ్చినపుడు లేవలేదను నెపమున నాయునను వధించెను. బ్రహ్మహత్యాదోషనిర్హరణార్థము బ్రాహ్మణులు విధించఁగాఁ బ్రాయశ్చిత్తముకొఱకుఁ దీర్థాటనము చేసెను. శ్రుతిస్మృతినిషిద్ధమగు సురాపానముఁ జేయువాఁడు. బలా

ధిక్యమువలన భగవదవతారముగా లెక్కింపఁబడినను నాయవతార మందు జ్ఞానశక్తిప్రకాశము తరుగు. కనుకఁ దనశిష్యుఁడగు దుర్యోధ నుని పరాభవమున కంగీకరించక కుపితుఁడై యూరుభంగమున కాక్షే పించెను. ఆయునను శాన్తిపొందించుటకు శ్రీకృష్ణుఁడు నాలుగుహేతు వులఁ గనఁబఱచెను. నీవు ధర్మవత్సలుఁడవు. ధర్మనిరతులగు పాండవు లపైఁ గోపించకుము. కలియుగము రాఁబోవుచున్నది. కనుక గదాయుద్ధ ధర్మము తొలంగినందుల కాక్షేపించకుము. భీముఁడు స్వప్రతిజ్ఞాపరి పాలనముచేసెను. కోపించకుము. మైత్రేయశాపానుసార మూరుభం గము జరిగెనుగనుకఁ గోపించకుము, అని చెప్పెను. కలియుగము రాఁబో వుచున్నది. అన్నయ్యా! ఇఁకేటిధర్మమని చెప్పుట ఛందోనురోధాభి ప్రాయము. ప్రతిజ్ఞాపాలనమే ప్రబలహేతువు. అట్లు చేయనియెడల నస త్యము వాటిల్లును. ఇట్లు పాండవులు ధార్మికులు, దుర్యోధనాదు లధా ర్మికులని భారతమువలన స్పష్టమగుచుండఁగాఁ దద్విరుద్ధముగా నభిప్రా యము వ్రాయుట యుక్తము కాదు.

9 వ ప్రశ్న కుత్తరము.

ఇంద్రుచే నీయఁబడిన ఏకవీరఘాతినియగు శక్తి ఘటోత్కచునియం దుపయోగింపఁబడుటచే భక్తుఁడగు నర్జునుఁడు కర్ణనిహతుఁడు కాఁడని శ్రీకృష్ణుఁడు సంతోషించెను. ఇదిగాక ద్రోణపర్వము, అధ్యాయము ౧౮౩ శ్లో॥ ఏషహి బ్రాహ్మణద్వేషీ యజ్ఞద్వేషీచ రాక్షసః। యజ్ఞ హంతాచ పాపాత్మా తస్మాదేవంనిపాతితః ॥ వ్యంసితాచాప్యుపాయేన శక్రదత్తామయానఘ। యేహిధర్మస్యలోప్తారో వధ్యాస్తేమమపాండవ॥ ధర్మసంస్థాపనార్థాయ ప్రతిజ్ఞైషా మయాకృతా ॥ బ్రాహ్మణులను యజ్ఞములను ద్వేషించునట్టి యజ్ఞనాశకుఁడగు ఘటోత్కచుఁడు నాకు వధ్యుఁడు. ధర్మలోపకులందఱు నాకువధ్యులని ధర్మసంస్థాపకుఁడగు

రానివారనికాని పిలువనేకూడదని యీ నవీనఋషి మొఱపెట్టుచున్న వాఁడు. ఏ మొఱకని మనము మొఱపెట్టవలె ? ఈశబ్దములచే వీరిని వాడుటకే యిష్టము లేదఁట. ఇఁక నేమిచేయుదము ! వారి కేసంజ్ఞ నిడి వ్యవహరింతము ? పంచములు కాదు బ్రాహ్మణు లనవలయునోటు! ఇది మఱింత మితిమీఱినవిషయము. వారి నీశబ్దములచే వాడుటయే నిరాదరించుటయు బాధపెట్టుటయునో, యింకను వీరిమెడలఁజూపునిరాదరణమును బెట్టు బాధలును గలవో ? మనకున్న ధనద్రవ్యాదులు వారికర్పింపమికానోపు. అది యెవ్వరువలదనిరి? వీరి నిట్లుపిలుచుట హిందూమతధర్మములలో నొకటియని ధృవపడుట ప్రాప్తించెనేని యీయన హిందూమతమునకుఁ బ్రబలవిరోధినని బహిరంగముగాఁ జాటుకొనుటకుఁగూడ సంసిద్ధుఁడఁట. తాను విరోధినని చాటుకొన్నమాత్రమున నే హిందూమతమునకు బలముతగ్గిపోదు. ఎట్లును దాను హిందూమతస్థుఁడు కాఁడు. బౌద్ధ [జైన] మతస్థుఁడు. అది మేమెఱుంగుదుము. ఈయన జైనవైశ్యుఁడు. బౌద్ధమతస్థుఁడని మహోన్నతులైన పెక్కురు చరిత్రకారులు వ్రాయుచున్నారు. ఈయనయాచరించెడి యహింసావ్రతము తన్మతమునకు సంబంధించినదే. అది కూడదని మాయభిప్రాయము కాదు. సర్వోత్తమమే.

స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము. ద్వితీయాశ్వాసము.

ఆ॥ హింసకములుగాని యెల్లభూతములను
నెవఁడు కరుణమాలి హింసపెట్టు
వాఁడు భూతసంప్లవంబగుపర్యంత
మధికమైననరక మనుభవించు, ॥ ౧౪౬

కం॥ ఎవఁడు చరాచరములకుం
దవిలి సదా యభయమొసఁగుఁ దప్పకవాఁడీ
యవని దివంబునఁగూడను
నవ్వు వివిధసుఖాధికుం డనాక్షేపముగన్, ॥ ౧౪౭

ఆ॥ శివసమానమైన శ్రేష్ఠమౌ దైవంబు
గంగ ననుకరించు ఘనమునదియు
దయకుఁ దుల్యమైన ధర్మంబు హింసకుఁ
దులితమైన పాప మింకను గలదె ॥ ౧౫౮

కం॥ అక్కట ! క్రూరాత్మకులగు
యక్కటికము లేక మాంస మనవరతంబున్
మెక్కెడి మూర్ఖుల దౌస్థితి
వెక్కలి శోచ్యతమ మగును మేదినిలోనన్, ॥ ౧౫౯

ఆ॥ ఎవఁడు బ్రదుకఁదలఁచి యితరజంతువుల
యూరువులను మెసవు ననిశమునఁగ
వాఁడు ఘోరనరకవాసియై యా జంతు
పటలిచేత నమలఁబడుచునుండు ॥ ౧౬౦

కం॥ ఒదవదు సంజాత త్రాణమున,
నొదవదు కాష్ఠమున, మఱియు నొదవదు శిలలన్,
నెదొయొకజంతువు హతమగు
పిదపన యది యొదవుఁగాన విడఁదగు దానిన్, ॥

సీ॥ అఱవఁ గుత్తుకగోయునట్టివాఁడును
సద్దాని కనుకూలుఁడైనవాఁడు
ఖండఖండంబులు గావించువాఁడును
సంగడిం గూర్పునట్టి వాఁడు
క్రయధనంబునొసంగి కైకొనువాఁడును
వలయువిధంబున వండువాఁడు
వలసినవారికి వడ్డించువాఁడును
దినిలెస్స " తృప్తోస్మి " యనెడువాఁడు

దయయను లెక్కడ ? తోడిమానవుల నిట్లు నిరసించెదరా ? వీరిదుస్థితికి విలపింపనివారి నేమనవలెను. వీరికి చేయూతనియ్యకుండుట మహాపాతకముకాదా ? నరహత్యలకన్న శిశుహత్యలకన్న స్త్రీహత్యకన్న ఘోరపాపమిదియని గుర్తింపుడు. ఆఫ్రికా అమెరికాలలో తెల్లవారు మిమ్ము పెట్టుబాధలకు పెద్దగగ్గోలు చేయుచున్నారే. మన దేశములో పుట్టి మనకు అన్నిపంటలు పండించి మనల రక్షించి పోషించు యీదీనుల నిట్లు నిరసించుట ప్రకృతివిరుద్ధముకాదా ? వీరిని బానిసలుగాజూచునంత కాలము మీరెల్లరు బానిసలైయుందురని త్రికరణశుద్ధిగా నమ్ముడు. ”

నా వ్యాసపు సారాంశము నిమ్నజాత్యుద్ధరణ సంఘమువారి నిరసోక్తుల నందఱికిం గనబఱచుటయే కాని పరిశీలించుటకాదు. తగిన యంశమేమియున్నదని పరిశీలింతును. నిమ్నజాతులవారందఱును వాల్మీకి వంశజులని వారు వాకొనుచున్నవారు. నిమ్నజాతులవారి నుద్ధరింపం బూనినవారు కనుకం దెలిసియుం దెలియక నిమ్నజాతుల వారు పాడెడిపాటలనే వీరు పాడుచుండిరి. వాల్మీకిశబ్దార్థమే యాయన వల్మీకసంభవుండు (పుట్టలోంబుట్టినవాండు) అని చెప్పుచుండంగా నిమ్నజాతీవాండని యేల గ్రహింపవలెనో యెఱుగంబడదు.

మీందం బుట్టపెరుంగుటకూడం దెలిసికొనలేక తనమనస్సును బరమేశ్వరునందు లీనముచేసి నిశ్చలుండై తపమాచరించిన మహానుభావుని భిన్నజాతి స్త్రీపురుషుల సాంగత్యమువలనంగలిగిన నిమ్నజాతులకు మూలపురుషునిగా వ్రాసికొను వీరి తెలివితేటలు వర్ణనాతీతములు. పంటలన్నియుం బండించి ప్రజలం బరిపాలించునది పంచములేయంట. కాని భాగ్యముమాత్రము పరిపాల్యులవశమై యున్నదంట. పరిపాలకులు దీనులై యున్న వారంట. వీరి నిరసించుట ప్రకృతివిరుద్ధమంట. వీని కేమియర్థము ? ఎట్లు విమర్శింపవలయును ? వీరిని బానిసలంగా

జూచునంతకాలము మనము హానిసలుగా నుండుట తప్పదఁట. కనుక నింతటినుండి పంచమాదులఁ బరదేవతలఁగా భావించి పరిపూజించుటయే మనకర్తవ్యము. అట్లు చేయనిచో మనము మరణపర్యంతము హానిసలమయియే యుందుము. పంచములు పనిపాటలు చేసినఁగాని ప్రజలకుఁ బంటలుపండమియు నిశ్చయమే. భక్షితపదార్థములు బాగుగా జీర్ణించి పాయూపస్థలనుండి బహిర్గతములుగానిచోఁ బ్రాణములు దక్కమియు నిశ్చయమే. పంటలుపండించి పరిపాలించువారు పంచమాదులును పాయూపస్థలనుండి బహిర్గతములై ప్రజలప్రాణములు దక్కించునవి మూత్రపురీషములును. వీతదుభయసాహాయ్యమును లేకున్న నీప్రపంచమంతయు నిర్జీవమగు నన్నదే తుదకు మనము తెలిసికొనవలసిన పరమరహస్యము. కాన నిప్పటినుండి మనము పంచమాదుల హానిసలఁగాను జూడఁగూడదు. అమేధ్యమాత్రముల నపవిత్రముగాను జూడఁగూడదు. అంటరానితన మడుగంటింపవలెనను నభిప్రాయము మార్చుకొననంతవఱకు నాంగ్లేయు లేలెడి హైందవరాజ్యమస్మదధీనము కాదని పూర్వాచారపరాయణులమగు మనమనుకొనుచుంటిమి కాని నవనాగరికులగు నిమ్నజాత్యుద్ధరణసంఘమువా రనుకొనుటలేదు. ఆదినుండియు నాంగ్లభాషవలననే యభివృద్ధికివచ్చియు నత్యంత పుణ్యభూమియగు నార్యావర్తమునఁగూడ నయ్యాంగ్లాచారముల నెలకొల్ప నెంచియు నంత్యమున కాంగ్లేయులనే యధఃకరింపఁ జూచు నవనాగరికుల బుద్ధులకన్న మనబుద్ధులు మేధావిశిష్టములు కావు.

మనము, శ్లో॥ అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణం ధర్మశాస్త్రంచ విద్యాహ్యేతాశ్చతుర్దశ॥ అను ప్రాతనుడినే యాధారముచేసికొని చిలుకపలుకులవలెఁ దద్విద్యలనే యనువదించుచుంటిమిగాని క్రొత్తతోవఁ ద్రొక్కుటలేదు. కనుకనే మనము పూర్వాచారపరాయణులమైతిమి. వారు నవనాగరికులు.

—• నారదుఁడు సావిత్రిందోడ్కొనిరా బ్రహ్మలోకంబున కేగుట •—

వ॥ అని వాగీశుండు వాక్రుచ్చి సంతుష్టులైన నాగరబ్రాహ్మణుల యాజ్ఞం గైకొని వృతులైన విప్రుల ద్వారంబున యజ్ఞంబొనర్ప యత్నించుటయు విశ్వకర్మవిచ్చేసి నాగరానుమతంబున మస్తకమండనంబు గావించెఁ, బదపడి బ్రహ్మదేవుండు వాద్యమాన వాద్యంబులను గీయమాన గీతమ్ములను బఠ్యమాన వేదంబులను శ్రవణించుచు సంతోషంబు గానుండి పులస్త్యుఁ డరణిం బట్టుకొని పత్ని పత్నియని బహువారంబులు పలుకుటయు దారం దోడితెమ్మని నారదునకు సంజ్ఞచేసె, నతఁడరిగి సమరప్రియుండగుట సావిత్రికిఁ జతుర్ముఖునితో భేదంబు గలిగించువాఁడై ౪౬౪

కం. "నను నాజనకుఁడు నీకడ కనిపినవాఁ డో సురేశి! యాయన నీతో
డను గూడి యజ్ఞమంటపమునకుం జనవలయునంట, మూర్తము పెట్టెన్, ౪౬౫

ఉ. ఒక్కతె వేగి యెట్టులట నుండెదవమ్మ యనాథవోలెనీ,
వక్కమలాళిచీముఖసురాంగనలం బిలిపింపు, చుట్టునన్
గ్రిక్కిరియంగనుండి కడుఁ గీర్తన సేయఁగ వారలేగుదె
మ్మక్కడికిన్ విలాసముగ నధ్వరశాల యలంకరింపఁగన్" ౪౬౬

వ॥ అనిచెప్పి తండ్రిపాలికింజని ౪౬౭

ఆ. "జనక! నేను నాదుజనయిత్రిపాలికిం జేరమెత్తిపోయి పిలిచినాఁడఁ,
గాని కూరుచున్న కడనుండియేని యా కలభయాన తాను గదలదయ్యె" ౪౬౮

వ. అనినవిని యాత్మభువుండు పులస్త్యుదిక్కు మొగంబై ౪౬౯

ఉ. "పొమ్ముకుమారనీవు, మఱివోయిన మీయమఁ దోడితెమ్ము, సో
మమ్ముభరమ్ముచేనణఁగు మత్సరముం దిలకిమ్ము, యజ్ఞకా
ర్యమ్మున వేళ దాఁటఁగల, దాచరణీయము మంటపప్రవే
శమ్ము, ముహూర్తమెంతయును సన్నిహితంబయియున్న దారయన్" ౪౭౦

వ. అనినవిని యమ్మునియతిత్వరితగతిం జని యాటపాటలయం దనురక్తయైయున్న యమ్మంగని ౪౭౧

శా. "దేవీ! నీవు విచారశూన్యవయి యీతీరుంట యుక్తంబె? యా
దేవజ్యేష్ఠుఁడు సోమభారమున నార్తిం జెందుచున్నాఁడు, నీ
యావత్కార్యము లట్టె పెట్టి యరుదెమ్మచ్చోటికి, కయ్యజ్ఞశా
లావస్తవ్యముహూర్త మిప్పటికి స్వల్పంబాచు శేషించెడిన్" ౪౭౨

వ॥ అని పలుకుటయు, సావిత్రి యిట్లనియె, ౪౭౩

కం. "నాయన! మీనాయన నారాయణముఖసకలనిర్జరప్రవరయుతుం
డై యుండ నే నొక్కరను రా యోగ్యమె యుఃదవోలె రాణచెడంగఁ, ౪౭౪

ఆ. కాన నొక ముహూర్తకాలంబు సుత! నిరీక్షించుచుండుమనుచుఁ జెప్పుమరిగి
యింతలోన గౌరి యిందిర యింద్రాణి పెరసురాంగనలును నరుగుదెంతురి, ౪౭౫

ఆ. వారితోడఁగూడి వచ్చెద నేను దివ్యజ్ఞుఁటపమున కర్ఘ్యాభంగి,
నపుడె గంధవాహ నాస్త్రీలఁ దోడితేఁ బనిచియున్నదాన ననుఁగుందన మా!"

వ॥ అని యిట్లు వచించుటయు నతం డతిత్వరితగతింజని సోమభారార్థితుండగు
సురజ్యేష్ఠుంగని ౪౭౭

శా. "రా దేమందుఁబితా! మదంబ, గృహకార్యవ్యగ్రయైయున్న, ను
న్మార్దంబెత్తెనొయేమొ, దేవవనితామధ్యస్థయై వత్తుఁగం
చేదో వాక్యము చెప్పిపుచ్చినది, యాం దీక్షింప నాస్త్రీలలో
తే నొక్కర్తయు, నిప్డువచ్చెదరొయాతేమ ల్లురూహ్యంబగుఁ, ౪౭౮

కం. ఇయ్యది యున్న పరిస్థితి, యయ్యా! తెలిసికొని దీని నావరణీయం
బెయ్యదొ యోజింపుముపది, నయ్యెం గాలాత్యయంబు యజ్ఞంబునకుఁ"

వ॥ అనిన విని బ్రహ్మదేవుండు సమీపస్థుండగు శక్రునిక్కుమొగంబై ౪౮౦
... బ్రహ్మ యింకని గన్యాన్వేషణమునకు బంపుట ...

తే. "హరిహయా! విను సావిత్రి యరుగుదేర దెంతయును బుద్ధిసాధ్యమై యిప్పుడిచటి
కట్టిభార్య బలాత్కృతిఁ బట్టితెచ్చి జన్న మొనరింప నేనింక సమ్మతింప, ౪౮౧

కం. శాలాప్రవేశసముచిత కాలాత్యయ మించుకేని కాదుండఁగ నే
మేలైన యనుద్వాహితబాలికఁ గొనితె మ్మొక్కర్తఁ బనిపుని మఘవా!" ౪౮౨

వ॥ అనవిని శక్రుండు సమన్వేషించుచుం బోవువాఁడు ౪౮౩

సీ. గరిమ షోడశకళాపరిపూర్ణుఁడౌ నిశాకరుఁ బోల్పఁదగు నెమ్మొగంబుతోడ
నాకర్ణదీర్ఘంబులై చెల్వుమీఱుచుఁ గలువ రేకుల గేరు కనులతోడ
సాముద్రికాఖ్య సచ్ఛాస్త్రసమ్మతమైన కమనీయతను లక్షణములతోడఁ
బ్రాయంపురాక బల్పుగ సూచించు స్తనపురోగాంగసౌష్ఠవముతోడఁ
దక్రఘటమొండు లీలమైఁ దలధరించి యరుగుదెంచెడి గోపకన్యక నొకర్తుఁ
గాంచి "యెవ్వర? వెవరు నీకుఁ గన్నతండ్రి? యయ్యొనా లేద పెండ్లి" యంచడుగు
[టయును

తే. "మంగళమునీకు దేవ! నేమజ్జిగమ్ముకొనుటకై యేగుదెంచిన గొల్లపిల్లఁ,
గావలసియున్నచో నీకుఁ గాని కొక్కమింతచొప్పునఁ బోసెద, మూల్యమిమ్ము"

—♦ ఇంద్రుఁడు గోపకన్యకం బరిశుద్ధఁ జేయుట ♦—

వ॥ అనినవిని యింద్రుండు దాని గోపికఁగాఁ దలంచి రమ్మరమ్మని రయమ్మునఁ
దచ్చిరమ్మునఁగల తక్రకుంభమ్ము భూస్థలమ్మునకు డిగ్గనేసి యేడుచుచున్నసు విడువక
గోవక్త్రంబునఁ బ్రవేశపెట్టి గుహ్యమార్గంబున గుంజివైచి జ్యేష్ఠకుండస్థ శుద్ధజలంబుల
జలకమాడించి పరిశుద్ధంగావించి చలువవలువగట్టించి సంతసించుచు సకలదేవతాసహి
తంబుగం జదురువిర్చియున్నచున్న చతురాస్యసవిధమునకుఁ బట్టుకొని పోయి ౪౮౬

ఉ. "సర్వసులక్షణాఢ్యయయి చక్కనిచక్కనఁ దేజరిల్లు నీ
పార్వతకన్యకామణి వివాహముగానిది, తక్రకుమ్మకొం
చుర్విఁ జరింప గొల్లదని యొయ్యన గోముఖమందుఁ ద్రోసి బి
ట్టార్వ గుదప్రదేశమున నాగతఁజేసితి వెండి శుద్ధగాన్" ౪౮౭

వ॥ అని చెప్పుటయు వాసుదేవుం డిట్లనియె ౪౮౮

ఆ. గోవులయును భూమిదేవులయును గులం బొకటె ద్విప్రకార మొందె జగతి
మంత్రసమితి యొకట నుటియొక్కచో హావిర్వితతి యుండి బిట్టు వెలయుచుండ.

కం. గోగర్భంబుననుండి సమాగతయగు నీపె బ్రాహ్మణాన్వయభవయే
యాఁగానఁ బెండ్లి యాడుము యాగారంభార్హకాల మరుదేరకమున్" ౪౯౦

వ. రుద్రుండిట్లనియె, ౪౯౧

ఆ. "ఇను గవీముఖప్రవిష్టయై పశ్చిమద్వారమునను మగుడ బయలు వెడలు
కతన నీదుపత్ని గాయత్రియను పేరఁ బూజనీయయగును భూతలమున" ౪౯౨

వ. అనవుడు బ్రహ్మ బ్రాహ్మణులదిక్కు మొగంబై ౪౯౩

తే. "గోపకన్యకయయ్యు నీగోల తాను బ్రాహ్మణశ్రేష్ఠయగు టెట్లొ బాగుగా వి
మర్శనముఁజేసి చెప్పుఁడయ్య మతియువిూరు బ్రాహ్మణోత్తములార! విూభావమేమొ

వ. వారపుడు బ్రాహ్మణులిట్లనిరి, ౪౯౫

ఆ. "గోపభావమెడలి యీపెతా బ్రాహ్మణశ్రేష్ఠయయ్యె, మేముఁ జెప్పినార
మట్లుగాన నింక నాలసింపక నీవు పెండ్లియాడుమయ్య ప్రతిధాత" ౪౯౬

వ. అని యిట్లందఱు నంగీకరించుటయు బ్రహ్మ యాయమ పాణిగ్రహణంబు
గావించెఁ, బరమపవిత్రయై యమ్మహాదేవి సోమమ్ము దలఁదాల్చె, నిట్లుచతురాననుండు
గాయత్రిని భార్యఁగాఁబడసి పరమసంతోషంబునఁ బయనంబై యజ్ఞమంటపంబుఁ
బ్రవేశించె, గాయత్రియు గోపభావంబువదలి యాఁదల నరణిం బెట్టుకొని వాద్యంబులు
వాయింపఁబడ గంధర్వగానంబులు గావింపఁబడ వేదఘోషంబులు వియత్పథంబుముట్ట

సర్వదేవద్విజోపేతుఁడగు చతుర్ముఖునితోడ నడచె, నంత విశ్వకర్మ యేతెంచి విధా
తకుఁ గేశనిర్వపణంబును గాయత్రికి నఖనిక్రుంతనంబును గావించెఁ, బులస్త్యుఁ డౌదుం
బరదండంబును శృంగసహితకృష్ణాజినంబును జేతికిచ్చె, మౌంజీమయంబగు మేఖలచేఁ
గటిం గైసేసి మౌనధారిణియగు గాయత్రితో నజుండు యజ్ఞశాలం బ్రవేశించి పరి
శిష్టంబు జరుపుచుండఁ బ్రవర్గ్యసమయంబున దిగంబరుండొకఁడు కపాలపాణియై నిషే
ధింపఁ బడుచును సదస్సునం జొచ్చి గంతులువేయుఁ గడంగుటయు సదస్యులు ౪౯౭

ఉ. "ఎచ్చటినుండివచ్చితిరొ యీ వికృతాకృతితోడ మూఢ! నీ
చొచ్చుట కీ మఖీయమగు క్షోణి యనర్హము, వెళ్ళిపొమ్మవే,
వచ్చునుగోప మబ్జభవవాసవముఖ్యసురాళికిన్ ద్విజుల్
కచ్చెకుఁ గాలుద్రవ్వి నినుఁ గట్టెలతోడను గొట్టి నెట్టెదర్" ౪౯౮

వ. అని యదలించుటయు వాఁడిట్లనియె, ౪౯౯

ఉ. "అయ్యెడు బ్రహ్మయజ్ఞమని యత్యధికంబగు దూరమందునన్
నెయ్యురు చెప్ప రోయుచును నేనరుదెంచితి నన్నచింతనిం,
దయ్యయొ! తిట్టఁబూనితిరి, యంధదరిద్రవనీచులెంతయున్
నెయ్యురయు నన్నుమం దిని గణించినయజ్ఞమె యజ్ఞమయ్యెడిన్, ౫౦౦

కం. అన్నసమృద్ధము కానిది జన్నమె కా దరయ, మఱియు సంతుష్టియమునకున్
దెన్నది, యిద్దానికిఁగా నున్నది శాస్త్రప్రమాణ, మొగివినుఁ డీరల్! ౫౦౧

శ్లో. అన్నహీనో దహేద్రాష్ట్రం, మంత్రహీనస్తు ఋత్విజః,
యాజ్ఞికం దక్షిణాహీనో, నాస్తి యజ్ఞసమో రిపుః"

వ॥ అని యిట్లునొడువుటయు బ్రాహ్మణులు ౫౦౩

ఉ. "అన్నముఁగూర్చి నీవిటకు నాగతుఁడౌటయె నిక్కమైనచో
నున్నదిపొమ్మి సత్ర, మట నొక్కమొగిన్ భుజియించుచున్న వా
రన్నముఁ దాపసుల్ కృపణు లంధులు దీనులు, విత్తవస్త్రసం
పన్నతఁగోరినన్ ధనదుపాల లభించును దానశాలలోన్, ౫౦౪

తే. అంతియే కాని యేలోప మరయ లేని బ్రహ్మయజ్ఞంబు దూషించి పాతకంబు
మూటగట్టుకొనంబోకు మూర్ఖ! నీవు, పొగడఁదగినది యిది, భూరిపుణ్యదంబు"

— ॥ దిగంబరుఁడు యజ్ఞమంటపమునఁ గపాలంబువైచుట ॥ —

వ॥ అనినవిని యతండు కపాలంబు నేలంబడవైచి దీపంబువోలె నంతర్ధానమగు ౫౦౬

కం. సదమున వైవంబడి యిట్లెదురుగ నుండం గపాల మిఁక నెప్పగిదిన్
గుదురును యజ్ఞక్రియ, లియ్యది యవలకుఁ ద్రోయ నెవరు నగుదుర రకటా ! " ౫౦౭

వ॥ అని సదస్యు లాకపురుషుని బహుభంగులం బ్రేరేచుటయు వాఁడు దండంబున దాని నవలఁ ద్రోయుటయే తడవుగా నట్టిదే మఱియొక్కటి తలపుట్టి యచటఁ గనంబడియె, నదియును దీసివేయఁబడుడు నింకొకటి సిద్ధమయ్యె, నిట్లు నూఱులు వేలు లక్షలు కోట్లు వచ్చి యజ్ఞవాటమంతయు వ్యాపింప యజ్ఞకర్మ ప్రమాపకంబులగు తత్కపాల సంఘంబులం గనుంగొని యందఱును హాహాకారంబొనరించి, రంతఁ బితామహుండు కృతాంజలిపుటుండై ౫౦౮

— బ్రహ్మచేఁ బ్రార్థితుండై శివుఁడు కపాలంబులఁ బోఁద్రోలుట —

కం. " దేవా ! యజ్ఞం బీవిధిఁ గావు టనర్హంబు మిగులఁ, గాఁబట్టి కపా
లావిర్భావం బణఁచుము యీవుండం గర్మలోప మేర్పడఁ దగమిన్ " ౫౦౯

వ. అని మహేశ్వరుఁ బ్రార్థించిన నతం డిట్లనియె, ౫౧౦

ఆ. " అది మదిష్టమైన యాహారపాత్రంబు, వైరమేల దానిపైని ద్విజుల,
కదియుఁ గాక యొక్క యాహుతియేనియు వేయఁ జూడ రకట ! వీరు నాకు, ౫౧౧

తే. కాన నిర్విఘ్నముగ నీదు క్రతుసమాప్తి యభిలషించెద వేని నీ వాత్మలోన
నుఱుకపాలంబులో హవ్యముంచుఁడంచు భూసురాధములకు వేగఁ బోయి చెపుమ,

చం. మఱియును నాలకింపు మొకమాటవచించెద, నెల్లవేల్పులన్
గుఱిచి యెటుల్ హవిస్సు శుచికుండమునందున వ్రేల్తు రట్లు నన్
గుఱిచియు మంత్రపూతమగు నాత్మహవిస్సును వ్రేల్వనోఁ, ద్వద
ధ్వర మటులైనఁ బూర్తియగుఁ, దప్పినఁ గాదు, నిజంబు చెప్పితిన్ " ౫౧౩

వ॥ అని యిట్లువచించుటయుఁ బితామహుండు ౫౧౪

శా. " నీరూపంబులు భిన్నరూపములుగ నైక్యింపరాకుండఁ బో
ల్పారున్ లోకములోన, నన్నియును సంభావ్యంబు, లం ధీమఖా
కారంబొక్కటె, యట్లుగాన రహి నీకర్మంబు నిర్విఘ్నమై
మీఱంగావలెఁ గాని చేడ్పడుటలో మేలుండ దూహింపుమా, ౫౧౫

కం. శ్రుతికివిరుద్ధంబుగ నీక్రతువుం గావించుటున్నఁ గడుఁగష్టము, నీ
కుతుకము దీర్పక వేఱొకగతి నేగను నుత్సహింపఁ గ్రతువిధ్వంసీ ! ౫౧౬

తే. నేఁటినుత యజ్ఞముల భూమినిర్జరులకు నలపురోడాశరూపహవ్యమెల్ల
మృత్కపాలంబులను బ్రాప్య, మూత్కటంపు శాసనంబిది, దాఁటంగఁ జనదు దీని, ౫౧౭

క౦. నిన్నుద్దేశించియును మహోన్నత! శతరుద్రీయమున హోతవ్యము, మేల్
జన్మమ్ముల నెల్ల జగత్సన్నుత! తన్మంత్రవరము జాప్యము శ్రద్ధన్, ౫౧౭
క౦. సమ్మతిఁగపాలముల ద్యాగమ్మున నీరూపమిచటఁ బ్రకటించితి గా
న మ్మహనీయ! కపాలేశమ్మన నీలింగ మొకటి సంస్థాపింతున్, ౫౧౮
తే. ఈకపాలేశలింగంబు సేవఁదు మొట్టమొదటఁ బూజించి యజ్ఞంబు మొదలువెట్టు
వాఁడు నిర్విఘ్నముగఁ దుదవఱకుఁ దాని నిర్వహింపఁగలిగెడి నిశ్చయముగ" ౫౨౦
వ॥ అని హాట్రమచ్చుటయును నసంఖ్యాకంబులగు నాకపాలంబులన్నియును హరునిచే నంతర్ధానంబు గావింపఁబడియె, నంతఁ జతుర్వదనుండు సంతసించి తత్క్షణము తత్క్షేత్రంబునఁ గపాలేశ్వరలింగంబును స్థాపించి ౫౨౧
తే. "నా త్రిపుష్కరములఁ గృతస్నానుఁడగుచు నీకపాలేశలింగంబు సేవఁదు భక్తిఁ
బూజనముసేయు వాఁ డతిపూజ్యుఁడగుచు నపునరావృత్తిపగులోక మందఁగలఁడు,
క౦. కార్తికశుక్లచతుర్దశి నార్తిని నీలింగసవిధమునఁ గృతిసం
కీర్తనత జాగరము నిర్వర్తించిన జన్మసిద్ధపాపము తొలఁగున్" ౫౨౩
వ॥ అనిన క్కాంక్షింపమటయుఁ బ్రపితామహుండు సంతృప్తుండై యజ్ఞసంటుపస్థ వేదిమధ్యంబునం గూరుచుండె, బ్రాహ్మణులు విస్మయోత్ఫుల్లనయనులై యమ్మహేశ్వరునకు నమస్కరించి మగుడ యజ్ఞకర్మ మారంభించిరి, యీప్రకారంబునఁ దచ్చతుర్ముఖుండు యజించుచుండుటయును నాసమాచారంబువిని ౫౨౪
సీ. బ్రహ్మదేవుఁడు తాను బత్నీసమేతుఁడై యెటు యజ్ఞదీక్ష వహించినాఁడొ
పైతామహంబౌచుఁ బరఁగు నాజన్మ మేతెన్నున వర్తించుచున్న యనియెయు
స్వీకృతార్త్విజ్యులై చెలఁగెడి త్రైత్యకాత్యపేసురు లెంతగట్టివారో
హాటకేశ్వరసంజ్ఞ నలరారుచున్న యాక్షేత్రంపువిధ మద్ది కీదృశంబొ
చూచివత్తమటంచు నచ్యోటి కోర్మినాపర్గ సమేతవైవస్వతతిథి
మట్టమధ్యాహ్నమునఁ దప్యమానులగుచు బాక్షికనాత్యులుకొందఱ నుద్ధతిని వచ్చి
వ॥ ఒక జలాశయంబున దిగి స్నానములగుటయును ౫౨౫
సీ. వక్రనాసంబుల వంకలన్నియుఁదీరెఁ, బానపొట్టలు పిట్టపలుచఁబారె,
శంకుకర్ణంబులు చక్కనై కనుపట్టెఁ, నతూలదంతి నొంత యడుగుపట్టె,
జేటచెవులవ్రాలఁ జిన్నవైరపోయించెఁ, బెదవులదైర్ఘ్యంబు ప్రిదులఁగాంచె,
స్థౌల్యంబువిడనాడి తలలు సొంపున హెచ్చె, నొడలుబందలినల్పు సడలఁ జొచ్చె,
నిడుపుఱతికెలు సమములై నివ్వటిల్లె, బ్రణకిణంబులఁ జరణము ల్వదలఁబడియె,
గోళ్ల పెడలును బొడువును సళ్లసాగె, బక్కపండ్లును గుండపుష్పంబులయ్యె. ౫౨౬

వ॥ అట్లు మన్మథాకారులై యమ్మునులు స్వాంగంబులఁ గలయవిలోకించుకొని యది యొక్క తీర్థంబుగా నెఱింగి ౫౨౮

కం. "ఇం దవగాహన మొనరిచినందున నే రూపవంతులైతిమి మన మి,
ట్టందుఁ జేసి జగంబుల నందే నిది రూపతీర్థ మన విఖ్యాతిన్, ౫౨౯

కం. ఎవరిటు శ్రద్ధాయుక్తులై యవగాహన మాచరింత్రో యవ్వారలు తా
రవుదురు రూపసోపేతులు భువనంబున నెల్లరకు సుస్వాంతకులగుచున్, ౫౩౦

కం. జలముల నేనియు నేతత్స్థలమున నిడిన నెవండు సంతృప్తులుగన్,
సలుపు గయాశ్రాద్ధాధిక ఫలమును సవ్యాంచు మోక్షేఁ బడయంగలుగున్, ౫౩౧

కం. ఎవరిచట రత్నదానము లవనీదేవులకు భక్తి నర్పింతురో వా
రవనీశ్వరులగుదురు ప్రతిభవమునను దీర్ఘమహిమఁ బ్రభుత నెలంగన్, ౫౩౨

కం. ఈ యందద మీ తీర్థమునందు జనించె మన మింక, నెంతదండిడిదియొకన్
గోలోకతీర్థమునకు దక్షిణమందే నాకౌకలన దేవేంద్రము మోక్షమునన్" ౫౩౩

— ఇంద్రసేన దివస యజ్ఞస్తోత్రాంతము —

వ॥ అని యొండొరు లనుకొని యొక్క లోకము యజ్ఞోపవీతమాత్రంబుగాఁ దత్తీర్థంబును విభజించుకొనిరి, యిప్పటికిని జగద్గురువు ప్రథమ మాతీర్థోదకంబును నిత్యమ్మును స్పృశించు, నిష్కాముఁడయ్యె నందు నీ మానవు సుస్థితము సిద్ధిలక్షణంబగు పరమ శ్రేయంబు వడయంగలఁడు, నిప్పుడు బమ్మనుల దిబు నా సరస్సుం బంచుకొని సాయంసంధ్యాదికంబును నవటువ నిర్వర్తించి నిశాముఖంబున దీక్షితుండై యజ్ఞుఁడు మానమూని తాను చున్న యజ్ఞసంటుపమునకుఁ బోయి యామాసదు జోతవెట్టి పగటి యజ్ఞక్రియాకరణంబునఁ బరిశ్రాంతులై యింద్రాదిసురలు కాళ్ళు గుద్దుచుం బరిచరింపఁ గూర్చుండియున్న ఋత్విజులకడకరిగి వారికందఱికిని నమస్కరించి తదగ్రంబునం గూర్చుండి క్రతుగాథలం గాలంబు పుచ్చుచు సోమపానవిషయంబున నుద్గాతను నధ్వర్యునకును బరస్పరము పొడమిన వ్యత్యాసంబున ౫౩౪

సీ. వాస్తవార్థంబును వాక్రుచ్చి రొకకొంద ఱొకపక్షమునఁ జేరకుండఁ దాము,
తుండుకొప్పంగ నిందసేసిరికొంద ఱొకపక్షమున నేది యేర్పరింప,
కగ్గలంబగు వాద మాచరించిరికొంద ఱదియెల్ల మీమాంస ననుసరింప,
మాధ్యస్థ్యమూని సమ్మతనిష్ఠ రొకకొంద ఱనుకూలపరిశిష్ట మాశ్రయించి,
తగవులాడిరికొంద ఱంతయును గినుకఁ గడఁ బుగ్గోడాశవయు నాదికములఁ గూర్చి,
యిట్టి వాదోపవాదంబు లినుమడింపఁ బుచ్చి రారాత్రి యంతయు భూమిసురులు,

-• రెండవదినమున యజ్ఞశాలలో నొకబ్రహ్మచారి పామును వేయుట. •-

వ॥ రెండవదినంబగు ద్వాదశీతిథి నఖిలదేవతలకును నాశ్చర్యజనకంబగు నొక కథ ప్రవర్తిల్లె, ద్విజోత్తములారా! దానిఁ దెలియంగఁ దెలింగించెద సావధానులరై యాలకింపుఁడు, వేదపారగులగు విప్రవరులు యజ్ఞకర్మ మారంభించుటయు బ్రహ్మచారియొకం డొక నీరుకట్టియం బట్టుకొని వచ్చి సదంబునం బ్రవేశించి ప్రహసించుచు భయంకరంబగు నప్పామును బ్రాహ్మణాంతికంబునం బడవైచె, నంత నయ్యురగం బిటు నటు తొరతొరం దిరిగి సవనకర్మప్రసక్తులగు బ్రాహ్మణులనడుమఁబడి ప్రేమం బ్రవర్తించు హోత శరీరమంతయుం జుట్టుకొనుటయు నతండు ప్రాయశ్చిత్త భయంబునఁ బదంబు గదలింపక చయనన్యస్తలోచనుండై నోరెత్తి పలుకఁడయ్యెఁ గాని విషజంతుప్రశంసచే విప్రుల హాహాకారంబుమాత్రము విశేషించె, మైత్రావరుణకర్మస్థుఁడగు హోతకొడుకు సర్పవేష్టితుఁడగు జనకుం దిలకించి యప్పని వటుకృతంబౌట తెలిసికొని భయాతిశయంబునం బ్రభవించు కోపావేశంబున

క॥ "పాపాత్మ! సదమునందున హా! పామును వైచినాఁడ, వటు గావున నా
శాపంబును గ్రహియించుచు నా పామవ యగుము పొమ్ము వ్యర్థుఁడ! యింకన్"

వ॥ అనిశపించుటయు వటువిట్లనియె, ౫౩౭

కం. "జలసర్పమిద్ది, సభలో విలాసముగ దీని నేను వేసితి, నీయ
య్యలలితవేషమునం గ్రాదలిగి యిటు ల్శాపమీయ నర్హమె నీకున్" ౫౩౯

వ॥ అనివాఁడుచ్చి సర్పాకారంబుధరియించి దుఃఖించుటయు బ్రాహ్మణు లతని చుట్టుం జుట్టుకొని, రతఁడు వైచిన పన్నగము హోతృశరీరమువిడిచి యన్యత్రచనియె, నంత నవ్వటువు బాష్పపూరితనేత్రుండై భృగువుపాలికింజని ప్రణమిల్లి గద్గదస్వరంబున

క॥ "వనజాసను మనుమండను సనాతనుని సుతుఁడ నేను, జ్యవనాఖ్యుఁడ నీ
తనయుఁడు శపించె నిర్దోషిని, శాపవిమోచనంబు సేయుము మహాత్మా!" ౫౪౧

వ॥ అని వేడుకొనుటయు భృగువు కరుణించి చ్యవనుం దిలకించి ౫౪౨

శా. "తాతా! విప్రవటున్ శపించితివి, యుక్తంబౌనె నీకున్, విషో
పేతంబైనభుజంగమంబె ననుఁదాఁబీడింపఁగంజాల, దే
రీతిన్ నిర్విషమౌ జలాహి యిఁక ధర్షించున్, ననుంగూర్చియే
యాతం డిట్లిది వైవఁ, డందునను శాపాంతంబు గావింపుమా" ౫౪౩

వ॥ అనిపలుకుటయు నతండిట్లనియె,

తే॥ "అబ్ధి మర్యాదవీడుచో నర్యముండు శీతలత్వంబునొందుచో శీతభానుఁ
డధికతోష్ణత్వుఁడైనచో నస్మదుక్తి యన్నృతమగుఁగాని యందాఁక నట్లుకాదు, ౫౪౫

౭ నారాయణరావుగారు, దాతారుపల్లె

౮ కేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట

౯ రాయచూరి బండేరావుగారు, అయినాపురం

౧౦ రాచూరి సుబ్బయ్యగారు – (శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి)

౧౧ ఘంటంభట్లవారి వెంకటభుజంగముగారు – ముసలాపురం

౧౨ దండు గుండేరావుగారు, కరణము – ముసలాపురం

౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు – ముసలాపురం

౧౪ కారుమూను హనుమయ్యగారు, నర్సారావుపేట

౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

౧౬ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౭ నరసింహాస్వామిగారు, యాదగిరి

౧౮ బీరకాయల హనుమంతరావుగారు, రాయగిరి

౧౯ జూలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౨౦ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి

౨౧ జావపాటి సుబ్రహ్మణ్యంగారు, పాపయపాలెము

౨౨ చిక్కరాజు మట్టపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి

౨౩ కప్పులూరి నరసింహారావుగారు, ఈలప్రోలు

౨౪ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు

౨౫ నడింపల్లి నరశింహారావుగారు, రిజిష్ట్రారాఫీసు క్లార్కు, క్రోసూరు.

౨౬ రాచకొండ వెంకటరామయ్యగారు, యెనమదల

౨౭ కప్పగంతు సుబ్బారావుగారు – పోలీసుసబిన్‌స్పెక్టరు – పిడుగురాళ్ళ.

౨౮ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

౨౯ శ్యామాపంతులగోపాలరావుగారు – వరంగల్లు

౩౦ కన్నయ్యగారిసంగయ్యగారు–ముసలాపురం

౩౧ నక్కలం పాపయ్యగారు–ముసలాపురం

౩౨ తాళ్ళవెలిమె లింగన్న నెంకద్దంగారు–గడిపెద్దాపురం

౩౩ కిషన్‌రావు దేశపాండ్యాగారు– తాళ్ళపల్లి

౩౪ తొర్లకొండ లక్ష్మారెడ్డిగారు, శ్రీనాగరం.

౩౫ నంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు, పాపురం

౩౬ చివుకుల శ్రీరామశర్మగారు– నాగులుప్పలపాడు

౩౭ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౮ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

౩౯ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు

అభినవ సరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది, యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి] ...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము ...	0	4	0
3	కంసవధ నాటకము ...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)	0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	0
6	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము) ...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము ...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) ...	0	4	0
10	సంగదోషము ...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)	0	8	0
12	వత్సలనీతిశతకము ...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి) ...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)	0	3	0
15	పశ్యాంపుశ్యాం ...	0	2	0
16	పశ్యశబ్దవిచారము ...	0	2	0
17	పురశ్చరణము ...	0	2	0
18	శంతనురాజచరిత్ర ..	0	14	0
19	వర్ణవ్యవస్థ ...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము ...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము ...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము ...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము ...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)	1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)	1	8	0
26	భారతీయప్రబోధము (పిశుపాటి చిదంబరశాస్త్రి)	0	4	0
27	ధర్మనిర్ణయము.	0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.